నేటి కందం- నేటికీ అందం

పలు పరిశోధనముల-స
తృలితమ్ముల నేర్చికూర్చి తన జ్ఞానముతో
నిలలోన టెలిస్కోపుల
నొలయగ జేసిన గెలీలియోను దలంతున్
(25-8-1609 గెలీలియో తన మొదటి టెలిస్కోపు ప్రదర్శించిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

చెరువులను చెరపట్టి
చేపట్టిన కట్టడాలు
కూల్చుతుంటే ఎలా కొన్ని
కపటనీతి ఆగడాలు
హైడ్రాబాదు చుట్టుమెట్టు
హైడ్రా సంస్థ బుల్డోజర్
సముచితం అన్నిటిపై
సారిస్తేనే దాని నజర్



-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 25-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:20 పేజిలు:6 వెల: రూ.1/-


# ఎన్-కన్వెన్షన్‌పై హైడ్రాకు మంత్రి కోమటిరెడ్డి ఫిర్యాదు.. మూడు రోజుల్లోనే కూల్చివేత



హైదరాబాద్, ఆగష్టు 24:హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే ఎన్ కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాశారు. కన్వెన్షన్ ఆక్రమణల వివరాలతోపాటు ఆధారలు, శాటిలైట్ చిత్రాలను అందించారు. మంత్రి లేఖపై విచారణ జరిపిన హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. అయితే మంత్రి ఫిర్యాదు చేసిన మూడు రోజుల్లోనే నిర్మాణాన్ని కూల్చివేయడం గమనార్హం.

కాగా, తుమ్మిడికుండ ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం 29.6 ఎకరాలు ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 2014లో 2.39 ఎకరాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. ఆరేండ్లు గడిచేసరికి అంటే 2020 నాటికి 4.69 ఎకరాల్లో అక్రమ కట్టడాల సంఖ్య 32కు చేరింది. అయితే చెరువు బఫర్‌జోన్ మొత్తం 10 ఎకరాల్లో విస్తరించి ఉన్నది. 2014లో 2.05 ఎకరాల బఫర్‌జోన్‌లో 23 అక్రమ కట్టడాల నిర్మాణం జరుగగా, 2020లో 5.02 ఎకరాల బఫర్‌జోన్‌లో 81 అక్రమకట్టడాలు వెలిశాయి.

# ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలి : మంత్రి పొన్నం




హైదరాబాద్, ఆగష్టు 24: ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కళాభవన్‌లో సంస్థ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాల్గొన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్ట లక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచెల్లెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు.

ఇంటర్నల్ ట్రాన్సురెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు.

# 'హైడ్రా' కూల్చివేతలపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, ఆగష్టు 24: హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం స్పందించారు. హైదరాబాద్ అంటే లేక్స్, రాక్స్‌కు నెలవని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణ వేత్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురవకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని తెలిపారు. హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బఫర్ జోన్‌లో కాదు.. నేరుగా చెరువులోనే నిర్మాణాలు చేపట్టారని.. వాటిని కూల్చేస్తున్నారని భట్టి విక్రమార్క స్పష్టత ఇచ్చారు.

శాటిలైట్ ఫొటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత పదేళ్లలో చెరువులు ఎంత మేరకు ఆక్రమణకు గురయ్యాయని తెలుసుకుంటున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఫొటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడుతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.

# గతంలో స్టే లేదు .. అసలు నిజాలు ఇవే - హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఆగష్టు 24:ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదం కోర్టుకెక్కిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తాజాగా ఈ అంశంపై స్పందించారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కి కోర్టు నుండి గతంలో ఎలాంటి స్టే లేదని రంగనాథ్ స్పష్టంచేశారు. రంగనాథ్ ప్రెస్ రిలీజ్ ద్వారా ఇంకొన్ని సంచలన విషయాలు వెల్లడించారు.

ఇవాళ మాదాపూర్ సమీపంలోని ఖానామెట్ పరిధిలో ఉన్న తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించడం జరిగింది. అలా కూల్చేసిన ఎన్నో అక్రమ కట్టడాల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూడా ఒకటి.

తమ్మిడికుంట చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్‌కు సంబంధించి హెచ్‌ఎండిఏ 2014 లోనే ప్రిలిమినరి నోటిఫికేషన్ జారీచేసింది. 2016 లో పూర్తి వివరాలతో తుది నోటిఫికేషన్ విడుదల చేసింది.

2014 లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అవడంతోనే ఎన్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం తెలంగాణ హై కోర్టును ఆశ్రయించింది. అయితే, ఎఫ్‌టిఎల్ గుర్తింపు విషయంలో చట్టపరమైన పద్ధతుల్లోనే వెళ్లాలిందిగా అప్పట్లో కోర్టు సూచించింది. దాంతో పిటిషనర్ అయిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం సమక్షంలోనే ఒక సర్వే నిర్వహించి ఆ రిపోర్టుని వారికి అందజేయడం జరిగింది.

ఆ తరువాత అదే సర్వే రిపోర్టుపై 2017 లో మియాపూర్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టుని ఆశ్రయించారు. ఈ కేసు ఇంకా పెండింగ్‌లోనే ఉంది కానీ ఏ కోర్టు నుండి ఎలాంటి స్టే ఆర్డర్ రాలేదు అని రంగనాథ్ తేల్చిచెప్పారు.

ఎన్ కన్వెన్షన్ సెంటర్ వ్యవస్థల్ని మేనేజ్ చేసుకుంటూ అక్రమ పద్ధతిలో నిర్మించిన నిర్మాణాల్లో వ్యాపారం కొనసాగిస్తోంది. ఎఫ్ టిఎల్ పరిధిలో 1 ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటలు స్థలాన్ని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది అని రంగనాథ్ మరోసారి స్పష్టంచేశారు.

అక్రమ పద్ధతిలో నిర్మించిన నిర్మాణాలను బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పద్ధతిలో సక్రమం చేసుకునేందుకు ఎన్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం ప్రయత్నించింది. కానీ వారి దరఖాస్తుని సంబంధిత అధికారులు తిరస్కరించారు. తమ్మిడికుంట చెరువుతో పాటు ఆ చుట్టుపక్కల చెరువును అనుసంధానం చేస్తూ ఉన్న నాలాలు కబ్జాలకు గురయ్యాయి. ఆ కబ్జాలను పట్టించుకోకపోవడం వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు మాదాపూర్, హైటెక్స్ ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయం అవుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు సగం మునుగుతున్నాయి. చెరువు విస్తీర్ణం మొదట ఉన్నదానికి, ఇప్పటికీ 50-60 శాతానికి తగ్గింది. దీంతో అక్కడ నివాసం ఉంటున్న వారికి భారీగా ఆస్తి నష్టం వాటిల్లుతోంది అని రంగనాథ్ తన ప్రెస్ రిలీజ్ ద్వారా అక్కడి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.

ఎన్ కన్వెన్షన్ సెంటర్ ఎఫ్ టిఎల్ / బఫర్ జోన్ లో నిర్మించారు.

ఈ నిర్మాణనికి ఎలాంటి అనుమతులు లేవు. అన్ని అంశాలు ధృవీకరించుకున్న తరువాతే హైడ్రా అధికారులు, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి వెళ్లి కూలగొట్టడం జరిగింది. ఇవాళ మధ్యాహ్నం తెలంగాణ హై కోర్టు మధ్యంతర స్టే ఇవ్వడం జరిగింది అని రంగనాథ్ స్పష్టంచేశారు.

# ఎయిమ్స్ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌కు స్థలం కేటాయించండి

-ముఖ్యమంత్రి రేవంత్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ
-బిబీనగర్ ఎయిమ్స్ అనుబందంగా హైదరాబాద్ లో సెంటర్
-వైద్య విద్యార్థులకు ట్రైనింగ్ కోసం ఈ కేంద్రం
-రెండు ఎకరాల భూమి కేటాయించండి
-తాత్కాలికంగా కేంద్రం నిర్వహణకు ప్రభుత్వ భవనాన్ని ఇవ్వండి..

హైదరాబాద్, ఆగష్టు 24:ఎయిమ్స్ బీబీనగర్ కు అనుబంధంగా హైదరాబాద్ అర్బన్ హెల్త్ ఉ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటుకు వీలుగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే తాత్కాలిక సెంటర్ ను నిర్వహించేందుకు వెంటనే ఏదైన ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నేడు సిఎంకు ఒక లేఖ రాశారు. ఈ లేఖలో దేశవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడానికి స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మొదలుకొని అన్ని స్థాయిలలో ఆరోగ్య కేంద్రాల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో ఉంచడానికి మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆ లేఖలో ప్రస్తావించారు.. అందులో భాగంగానే దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎయిమ్స్ ఆసుపత్రులను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పుతోందని., అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా 2019 లో బీబీనగర్ లో రూ. 1,300 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన విషయం మీకు తెలిసిందే అంటూ పేర్కొన్నారు.

ఇకపోతే ప్రస్తుతం ఎయిమ్స్ బీబీనగర్ లో ఓపీడీ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఎయిమ్స్ మెడికల్ కాలేజీని కూడా కొత్తగా ఏర్పాటు చేయడం, ప్రస్తుతం వైద్య కళాశాల తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. ఎయిమ్స్ నూతన భవనాలు చాలా వేగవంతంగా నిర్మాణం జరుగుచున్నవి. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ నగరంలో ఒక అర్బన్ హెల్త్ ఉ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన ఉ శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివశిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని స్థలాన్ని, తాత్కాలిక భవనాన్ని ఎయిమ్స్ కోసం కేటాయించాలని కిషన్ రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

# సోపోర్‌లో ఎన్‌కౌంటర్.. ఉగ్రవాది హతం

న్యూఢిల్లీ, ఆగష్టు 24:జమ్మూకశ్మీర్‌లో సోపోర్‌లో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. భద్రతా బలగాల కాల్పుల్లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. ఉగ్రవాదుల సంచారం నేపథ్యంలో పక్కా సమాచారం మేరకు సోపోర్ పోలీసులు, 32 నేషనల్ రైఫిల్స్ సంయుక్త బృందం రఫియాబాద్, సోపోర్‌లో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. సంఘటనా స్థలంలో ఇంకా ఉగ్రవాదులు ఉన్నారని అనుమానిస్తున్నారు. మిగతా వారి జాడ కోసం బలగాలు అన్వేషిస్తున్నాయి. హతమైన ఉగ్రవాది ఎవరనేది ఇంకా తెలియరాలేదు. ఉగ్రవాదిని గుర్తించేందుకు బలగాలు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకు ముందు భద్రతా బలగాలు లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన పీవోకే నివాసిని గుర్తించి అరెస్ట్ చేశాయి.

సదరు వ్యక్తిని జహీర్ హుస్సేన్‌గా గుర్తించారు. భద్రతా బలగాలు అతన్ని పూంచ్‌లో పట్టుకున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో త్వరలోనే ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కేంద్ర ప్రభుత్వం భారీ భద్రతా బలగాలను మోహరించింది. ఇప్పటి వరకు దాదాపు 300 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. శ్రీనగర్, హంద్వారా, గందర్‌బల్, బుద్గాం, కుప్వారా, బారాముల్లా, బందిపోరా, అనంత్‌నాగ్, షోపియాన్, పుల్వామా, అవంతిపోరా, కుల్గామ్‌లలో కంపెనీలను మోహరించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కాశ్మీర్ లోయలో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సహస్త్ర సీమా బాల్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులతో సహా 298 కంపెనీల పారామిలటరీ బలగాలను రంగంలోకి దింపారు.

# ముంబై నుంచి హైదరాబాద్ వస్తుండగా కూలిన చోపర్...



ముంబై, ఆగష్టు 24 : మహారాష్ట్రలో పుణెలోని పౌద్ సమీపంలో శనివారం ఓ ప్రైవేటు హెలికాప్టర్ కూలిపోయింది. ముంబై నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో పైలట్, ముగ్గురు ప్రయాణికులున్నారు. పైలట్‌తో సహా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమచారం. పుణెలో కురుస్తున్న భారీ వర్షాలతో వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ కూలినట్లు పూణె రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ వెల్లడించారు. గాయపడిని వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎవరి ప్రాణాలకు ప్రమాదం లేదని, అందరూ సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు.

# చెరువులు కాపాడటమే మా లక్ష్యం- ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, ఆగష్టు 24:చెరువులను కాపాడటమే తమ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రముఖ తెలుగు సినీ నటుడు నాగార్జునకు చెందిన హైదరా బాద్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై తెలంగాణ ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఈ కూల్చివేతలపై స్పందిస్తూ? కేవలం బఫర్ జోన్‌లోనే కాదని, ఏకంగా చెరువులోనే అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాతే తాము అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుం టున్నామన్నారు.

ప్రజల ఆస్తులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత అన్నారు. తాము ఆ ప్రకారమే ముందుకు సాగుతున్నామన్నారు. అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూసేందుకే తమ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఎన్ని చెరువులు ఆక్రమణకు గురయ్యాయో తెలుసుకుంటున్నామన్నారు. శాటిలైట్ ఫొటోలతో సహా ప్రజల ముందు ఉంచుతామన్నారు. అక్రమ కట్టడాలపై మాత్రం తాము నోటీసులు ఇచ్చిన తర్వాతే చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

# నిర్మలా సీతారామన్ తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ



హైదరాబాద్, ఆగష్టు 24:తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ఇవాళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిశారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని వివరించి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరాం అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మొత్తం 8 అంశాలను ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.

విభజన చట్టంలోని నిధుల పంపకం త్వరితగతిన చేయాలని కోరినట్టు వెల్లడించారు భట్టి. గత ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని, ప్రతినెలా జీతాలకంటే ఎక్కువగా అప్పులు, వాటి వడ్డీలు చెల్లించేందుకే పోతున్నాయని తెలిపారు. చెరువులు, కొండలను కాపాడాలనేదే తమ లక్ష్యమని, హైడ్రాకు ప్రజలు సహకరించాలని భట్టి కోరారు. చట్టం ప్రకారమే నిర్ణయాలు ఉంటాయన్నారు. లెక్కలతో సహా ఎన్ని చెరువులు కబ్జాకు గురి అయ్యాయో ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

# రూమి1 హైబ్రిడ్ రాకెట్‌ను పరీక్షించిన ఇండియా..

చెన్నై, ఆగష్టు 24 : మొట్టమొదటిసారి రూమి1.. రీయూజబుల్ హైబ్రిడ్ రాకెట్‌ను .. ఇండియా తొలిసారి పరీక్షించింది. తమిళనాడుకు చెందిన స్టార్ట్ అప్ కంపెనీ స్పేస్ జోన్ ఇండియా, మార్టిన్ గ్రూప్ .. ఈ రాకెట్‌ను డెవలప్ చేసింది. మొబైల్ లాంచర్ ద్వారా .. చెన్నైలోని తిరువిదంధై నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించారు. రూమి1 రాకెట్ ద్వారా.. మూడు క్యూబ్ శాటిలైట్లు, 50 పికో శాటిలైట్లను.. ఉపకక్ష్యలోకి పంపారు.

పేలోడ్‌ను రిలీజ్ చేసిన తర్వాత.. హైబ్రిడ్ రాకెట్ మళ్లీ సముద్రంలో పడిపోతుంది. ఆ తర్వాత దాన్ని రికవర్ చేస్తారు. లిక్విడ్ ఆక్సిడైజర్, ఘన ఇంధనాన్ని .. ఈ హైబ్రిడ్ ఇంజిన్ కోసం వాడుతున్నారు. క్యూబ్, పికో శాటిలైట్లను.. 35 కిలోమీటర్ల ఎత్తైన కక్ష్యలో ఈ రాకెట్ వదిలేస్తుంది.రాకెట్‌కు వాడిన ఎయిర్‌ఫ్రేమ్‌ను కార్బన్ ఫైబర్, గ్లాస్ ఫైబర్‌తో చేశారు. పారాచూట్ డెవలప్మెంట్ టెక్నిక్‌ను కూడా వాడారు. ఖర్చును తగ్గించాలన్న ఉద్దేశంతో రీయూజబుల్ రాకెట్‌ను తయారు చేసినట్లు స్టార్ట్ అప్ కంపెనీ తెలిపింది. హైబ్రిడ్ ప్రొపల్షన్ సిస్టమ్ ద్వారా.. నైట్రస్ ఆక్సైడ్, వాక్స్ ఫుయల్‌ను వాడినట్లు ఆ కంపెనీ చెప్పింది.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. కోస్తా జిల్లాలకు భారీ వర్షసూచన

హైదరాబాద్, ఆగష్టు 24: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖా తంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఉత్తర బంగాళాఖాతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# నీటి ఒత్తిడి గుప్పిట్లో సగం ప్రపంచ జనాభా..!

నీరే ప్రాణాధారం. భూగోళంపై 70 శాతం వరకు జలావరణమే ఉన్నది. భూగ్రహంపై ఉన్న నీటిలో 2-3 శాతం వరకు మాత్రమే మానవ వినియోగయోగ్యతను కలిగి ఉన్నది. ధరణిపై జల చక్రం దెబ్బతింటున్నది. నీటి కొరత విశ్వ మానవాళిని భయపెడుతున్నది. ప్రపంచ మానవాళి అతివృష్టి, అనావృష్టి విపత్తులతో సతమతమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన వాతావరణ ప్రతికూల మార్పుల దెబ్బకు విలవిల్లాడుతున్నారు. ఓ వైపు అకాల వర్ష వడగళ్లు, తీవ్రమైన వరదలు, మరో వైపు తీవ్ర వడగాలులు, కరువుకాటకాలు చుట్టుముడుతున్నాయి.

**తీవ్రమైన నీటి కొరత కోరల్లో విశ్వ మానవాళి:**

వరల్డ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) రూపొందించిన "ఆక్వాడక్ట్ వాటర్ రిస్క్ అట్లాస్" గణాంకాల ప్రకారం ప్రపంచంలో 25 శాతం జనాభా కలిగిన 25 దేశాల్లో అతి తీవ్రమైన నీటి ఒత్తిడి (ఎక్స్‌ట్రీమ్లీ హై వాటర్ స్ట్రెస్) రానుందని అంచనా వేసింది. రానున్న రోజుల్లో 50 శాతం ప్రపంచ జనాభా, దాదాపు 4 బిలియన్లు, ప్రతి ఏట కనీసం ఒక మాసమైన అత్యధిక నీటి కొరతను అనుభవిస్తున్నట్లు వర్ణింపబడింది. తీవ్ర నీటి ఒత్తిడి సంక్షోభంతో సాధారణ జీవితాలు, ఉద్యోగ ఉపాధులు, ఆహార లభ్యత (వ్యవసాయ ఉత్పత్తులు), శక్తి భద్రత లాంటి ప్రతికూలతలు ఎదురు కానున్నట్లు హెచ్చరికలు చేస్తున్నారు. పంటలు, జంతు జాతి పరిరక్షణలు, విద్యుదుత్పత్తి, మానవాళి ఆరోగ్య రక్షణ, సమానత్వ సమాజ స్థాపన, పర్యావరణ సమతుల్యత లాంటివి నీటి లభ్యత మీద మాత్రమే ఆధారపడి ఉంటాయని మనకు తెలుసు. నీటి ఒత్తిడిని తగ్గించడానికి అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికయుక్తంగా నియంత్రించడం, వాడుకోవడం, భద్రపరుచుకోవడం, పొదుపుగా వాడుకోవడం, వృధాను అరికట్టడం లాంటివి అనివార్యంగా చేయాలి. నీటి లభ్యతతో ఆర్థిక ప్రగతి, వాతావరణ సానుకూల మార్పులు, జీవరాసుల ఆరోగ్య భాగ్యాలు వర్థిల్లుతాయి.

**నీటి వినియోగం పెరుగుతూ, నిల్వలు తరుగుతున్నాయి:**

భూమండలంపై అందుబాటులో ఉన్న నీటి కన్న విచక్షణారహిత వినియోగం పెరుగుతున్నది. 1960లో నీటి వినియోగంతో పోల్చితే నేడు రెట్టింపు నీటి వినియోగం పెరగడం గమనించారు. జనాభా విస్ఫోటనం, వ్యవసాయ రంగంలో ఆధునికీకరణ, పశు పోషణ, శక్తి ఉత్పత్తి, మ్యాన్యుఫాక్చరింగ్ రంగాల అభివృద్ధితో నీటి వాడకం విపరీతంగా పెరుగుతున్నది. నీటి నిల్వల మౌళిక వసతులకు పెట్టుబడులు తగ్గడం, సుస్థిరాభివృద్ధి కొరవడిన అస్పష్ట పాలసీల అమలు, వాతావరణంలో వస్తున్న ప్రతికూల మార్పులు లాంటి అంశాలు నీటి ఎద్దడిని విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి. నీటి లభ్యతకు, నీటి వినియోగానికి మధ్య సమతుల్యత దెబ్బ తింటున్నది. లభ్యమైన నీటిలో 80 శాతం వాడితే 'అతి తీవ్ర నీటి ఒత్తిడి (ఎక్స్‌ట్రీమ్ వాటర్ స్ట్రెస్) అని, 40 శాతం వరకు వినియోగిస్తే 'అధిక నీటి ఒత్తిడి (హై వాటర్ స్ట్రెస్) అని నిర్ణయిస్తారు.

**అత్యధిక నీటి ఒత్తిడి సంక్షోభ దేశాలు:**

ప్రపంచవ్యాప్తంగా 25 దేశాల్లో అందుబాటులో ఉన్న నీటిలో వినియోగం 80 శాతం కన్న అధికంగా ఉన్నట్లు గమనించారు. అత్యధిక నీటి ఒత్తిడి కలిగిన దేశాల జాబితాలో యూకె, ఇండియా, ఇరాన్, మెక్సికో, సౌథీ అరేబియా, చిలీ, శాన్‌మెరినో, బెల్జియం, గ్రీస్ దక్షిణ ఆఫ్రికాలు ముందున్నాయి. వీటికి తోడుగా అల్పాదాయ లేదా మధ్యాదాయ దేశాలైన బెహరెయిన్, సైప్రస్, కువైట్, లెబనాన్, ఓమన్, ఖతార్ లాంటి దేశాల్లో గృహ అవసరాలు, వ్యవసాయం, పరిశ్రమల వాడకానికి నీరు అధికంగా అవసరం కావడంతో కూడా ఆయా దేశాలు తీవ్ర నీటి కొరత అంచున విలవిల్లాడుతున్నాయి. మిడిల్ ఈస్ట్, నార్థ్ ఆఫ్రికా దేశాల్లో 83 శాతం జనాభా, దక్షిణ ఆసియా దేశాల్లో 74 శాతం జనాభా నీటి కొరత సమస్యతో బాధ పడుతున్నారు. 2050 నాటికి నీటి డిమాండ్ 25 శాతం వరకు పెరగవచ్చని, దీనితో అదనంగా ఒక బిలియన్ జనాభా నీటి ఒత్తిడి వలలో పడనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంత దేశాల్లో రానున్న ఏండ్లలో 100 శాతం జనాభా నీటి తీవ్ర కొరత కోరల్లో చిక్కనున్నారనే కఠిన వాస్తవం భయాన్ని కలిగిస్తున్నది. నీటి కొరత హద్దులు దాటితే ఆయా దేశాల్లో సామాజిక, రాజకీయ అశాంతి ప్రజా జ్వాలలు ఎగిసి పడతాయని కూడా గత ఇరాన్ చరిత్ర హెచ్చరిస్తున్నది. ఆఫ్రికన్ దేశాల్లో నీటి విచక్షణారహిత వాడకం, నీటి నియంత్రణలో లోపాల వల్ల తీవ్రాతితీవ్రమైన నీటి ఒత్తిడి కబలించనుందని హెచ్చరిస్తున్నారు.

**నీటి ఒత్తిడి దుష్ప్రభావం:**

తీవ్ర నీటి ఒత్తిడి కలిగిన దేశాల్లో ఆహార భద్రత కొరవడుతుంది. 2010లో నీటి ఒత్తిడి వల్ల జిడిపీలో 24 శాతం, దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల నష్టం జరిగిందని, 2050 నాటికి జిడిపీలో 31 శాతం, దాదాపు 70 ట్రిలియన్ డాలర్ల నష్టం నీటి ఒత్తిడి వల్ల జరగవచ్చని అంచనా వేశారు. నీటి ఒత్తిడి ఫలితంగా భారత్ లాంటి దేశాల్లో విద్యుత్ కొరత, వ్యవసాయ దిగుబడుల తగ్గుదల, పారిశ్రామిక మందగమనం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. నీటి కొరత కారణంగా 2017-21ల మధ్య 8.2 టెరావాట్-హవర్ శక్తి ఉత్పత్తి తగ్గిందని, ఈ శక్తి 1.5 మిలియన్ల భారత కుటుంబాలకు 5 ఏండ్ల పాటు విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలుపుతున్నారు. తీవ్ర నీటి ఒత్తిడి మూలంగా చెరుకు, గోధుమలు, రైస్, మొక్కజొన్నలు లాంటి పంటలకు తీవ్ర నష్టం కలుగుతున్నది. నీటి ఒత్తిడితో పాటు కరువులు, అకాల వరదల కారణాలతో 2010తో పోల్చితే 2050 నాటికి 56 శాతం ఆహార ధాన్యాలు అధికంగా అవసరమవుతాయి.

**నీటి సంరక్షణ మార్గాలు:**

నీటి సమర్థవంతమైన నిర్వహణతో నీటి కొరత కొంత వరకు తీరుతుందని ప్రపంచ దేశాలు గుర్తించాలి. నీటి నిర్వహణ పాలసీలు, వ్యవసాయరంగానికి పరిమితిలో నీటి వాడకం, నీటి వనరుల సమీకరణ, నీటి నిల్వలను పెంచడం, హరిత మౌళిక వనరుల కల్పన, చిత్తడి నేలల పునర్ స్థాపన, అడవుల పరిరక్షణ, పునరుత్పాదక శక్తి ఉత్పత్తులు/వినియోగాలను పెంచడం, జీవ వైవిధ్య పరిరక్షణలకు పెట్టుబడులు, నీటి వృధాను అరికట్టడం, ఇంకుడు గుంటలు/చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు, పట్టణాల్లో సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యవస్థల ఏర్పాటు, మురుగు నీటి శుద్ధితో తిరిగి వాడుకోవడం, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించడం, డ్రిప్/స్ప్రింక్లర్స్ వాడకం, నీటి ఒత్తిడి దుష్ప్రభావాలను అవగాహన పరచడం లాంటి చర్యలు నీటి ఒత్తిడిని తగ్గిస్తాయి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగష్టు 24:తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవం (2024 ఆగస్టు 23) నేపథ్యంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఇవాళ భారత్ మండపంలో వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగంలో భాగంగా ఇదే రోజున చంద్రుని ఉపరితలంపై 'విక్రమ్' ల్యాండర్ విజయవంతంగా పాదం మోపింది. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ ఏటా ఆగస్టు 23వ తేదీన 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా నేడు నిర్వహించిన వేడుకలలో 'రోబోటిక్స్ ఛాలెంజ్', 'భారతీయ అంతరిక్ష హ్యాకథాన్' పోటీల విజేతలకు రాష్ట్రపతి బహుమతి ప్రదానం చేశారు.

అనంతరం ఆమె ప్రసంగిస్తూ- 'ఇస్రో' ఆదినుంచీ అభినందనీయ రీతిలో ముందుకు సాగుతున్నదని, అంతరిక్ష రంగంలో అద్భుత విజయాలు సాధించిందని కొనియాడారు. అంతేకాకుండా దేశంలో సామాజిక-ఆర్థిక ప్రగతికి తనవంతుగా ఎనలేని కృషి చేసిందన్నారు. అత్యంత తక్కువ వ్యయం, పరిమిత వనరులతో జాతీయ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమైన వాటిలో ఒకటిగా నిలిపిందని పేర్కొన్నారు. ఇదంతా అంకిత భావంగల శాస్త్రవేత్తల ఘనతేనంటూ వారికి అభినందనలు తెలిపారు. అంతరిక్ష శాస్త్రంలో నిరంతర పురోగమనంతోపాటు అత్యుత్తమ ప్రమాణాలను కూడా భారత్ సృష్టించగలదని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

అంతరిక్ష రంగంలో భారత్ అద్భుత విజయాలతో అసాధారణ ప్రగతి సాధించిందని రాష్ట్రపతి అన్నారు. అంగారక గ్రహానికి ప్రయోగాన్ని పరిమిత వనరులతో విజయవంతం చేసిందని, ఒకే రాకెట్ ప్రయోగంతో వందకుపైగా ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో నిలిపిందని గుర్తుచేశారు.

అంతరిక్ష పరిశోధనలు మానవాళి సామర్థ్యాన్ని ఇనుమడింపజేసి, ఊహలను వాస్తవంగా మార్చాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. అయితే, ఇది సులభ సాధ్యమేమీ కాదని, పెను సవాళ్ల కూడుకున్నదని చెప్పారు. వివిధ ప్రయోగాల సమయంలో సమస్యలను అధిగమించే దిశగా నిర్వహించిన పరిశోధనలు శాస్త్ర విజ్ఞాన ప్రగతిని వేగిరపరుస్తాయని రాష్ట్రపతి అన్నారు. తద్వారా మానవ జీవన సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. అంతరిక్ష రంగ పురోగమనంతో ఆరోగ్యం-ఔషధం, రవాణా, భద్రత, ఇంధనం, పర్యావరణం, సమాచార సాంకేతికతతో సహా అనేక రంగాలు ప్రయోజనం పొందాయన్నారు.

అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని అనుమతించడంతో అంకుర సంస్థల సంఖ్య అమిత వేగంగా పెరిగిందని రాష్ట్రపతి అన్నారు. దీనివల్ల అంతరిక్ష పరిశోధనలు మరింత ముందంజ వేస్తాయన్నారు. అంతేగాక మన యువతరం తమ ప్రతిభను ప్రదర్శించడంతోపాటు మరింత పదును పెట్టుకునేలా కొత్త అవకాశాలు అందివచ్చాయని చెప్పారు. యువ ప్రతిభా ప్రదర్శనలో భాగంగా కొన్ని నెలల కిందట ఒక భారతీయ కంపెనీ "సింగిల్-పీస్ 3డి ప్రింటెడ్ సెమీ క్రయోజెనిక్ ఇంజన్" చోదక రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి, ఈ విభాగంలో తొలి విజయం నమోదు చేసిందని ఆమె హర్షం ప్రకటించారు.

అంతరిక్షానికి సంబంధించి భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని రాష్ట్రపతి అన్నారు. ముఖ్యంగా అంతరిక్ష వ్యర్థాలు వల్ల అనేక సమస్యలు ఎదురయ్యే ముప్పు ఉందన్నారు. అంతరిక్ష పరిశోధన కార్యకలాపాలలో నిరంతర పురోగతికి భరోసా ఇస్తున్న "ఇస్రో సిస్టమ్ ఫర్ సేఫ్ అండ్ సస్టైనబుల్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్" సదుపాయాన్ని ఆమె కొనియాడారు. భారత్ 2030 నాటికి తన అంతరిక్ష యాత్రలన్నింటినీ అవశేష రహితంగా మార్చే దిశగా పురోగమిస్తుండటంపై ఆమె హర్షం వెలిబుచ్చారు.

# గిరిజన ప్రాంతాల్లో పీఎం-జన్మన్ పథకంపై అవగాహన కల్పించనున్న ఐఈసీ

న్యూఢిల్లీ, ఆగష్టు 24:దేశంలోని 194 జిల్లాల్లోని 1000 తాలూకాలు, 15వేల గ్రామ పంచాయతీలు, 16,500 గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం ద్వారా 28.7 వేల వెనుకబడిన గిరిజన సమూహాలకు చెందిన 44.6 లక్షల మందికి(10.7 లక్షల కుటుంబాలు) పథకాన్ని చేరువ చేయడమే లక్ష్యం

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్మన్)ను వెనుకబడిన గిరిజన తరగతుల(పీవీటీజీ) సమూహాలు, పీవీటీజీ కుటుంబాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకునేలా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టనుంది. దేశంలోని 194 జిల్లాల్లో ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 10 వరకు సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐఈసీ) ప్రచారంతో పాటు లబ్ధిదారుల తక్షణ ఎంపిక శిబిరాలను నిర్వహిస్తారు.

పీఎం-జన్మన్ కింద అందిస్తున్న పథకాల పురోగతి, వాటి ప్రచారంలో ఐఈసీ సన్నద్ధతపై గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జుయల్ ఓరం, సహాయ మంత్రి శ్రీ దుర్గాదాస్ ఉయికే గురువారం సమీక్ష చేశారు. జన జాతీయ గౌరవ్ దివస్ (నవంబర్ 15, 2023) సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పీఎం జన్మన్ మిషన్ ను జార్ఖండ్ లోని కుంతి జిల్లాలో ప్రారంభించారు.

ప్రచార కార్యక్రమాలు, చేరువ

18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవులకు చెందిన 100 జిల్లాల్లోని 500 బ్లాకులు, 15వేల పీవీటీజీ సమూహాల్లో ఐఈసీ గతేడాది ప్రచారం నిర్వహించింది. ఈ ఏడాది ఈ ప్రచార ఉధృతిని మరింత పెంచి 194 జిల్లాల్లోని 28,700 పీవీటీజీ సమూహాలకు చెందిన 44.6లక్షల మందికి చేరువయ్యేలా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ అవగాహన కార్యక్రమాలు జరగనున్నాయి. రాష్ట్రాల నుంచి జిల్లాలు, బ్లాకుల నుంచి గ్రామాలు, పీవీటీజీ సమూహాల వరకు అన్ని స్థాయిల్లోనూ ఇది జరగనుంది. 194 జిల్లాల్లోని 16,500 పంచాయతీలు, 15,000 గ్రామ పంచాయతీలు, 1000 తాలూకాల్లో ఈ కార్యక్రమాల్ని నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పీఎం-జన్మన్ ద్వారా పీవీటీజీ సమూహాల్లోని కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల వివరాలు తెలియజేసి వాటి ఫలితాలు పొందేలా చూడటమే ఈ ప్రచార కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ప్రాథమిక సౌకర్యాలను కల్పించడంలో ఈ మిషన్ పాత్ర గురించి సమాచారాన్ని వారికి వివరిస్తారు. రహదారి, డిజిటల్ అనుసంధానం లేని ప్రతి వెనకబడిన గిరిజన కుటుంబాన్ని చేరుకుని, ఇంటి వద్దే వారి అవసరాలను తీరుస్తారు. హాత్ బజార్, కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, గ్రామ పంచాయతీ, అంగన్వాడి, మల్టీపర్పస్ కేంద్రం, వందన వికాస కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రం తదితర ప్రదేశాలను ఈ కార్యక్రమ నిర్వహణకు వినియోగించుకుంటారు. మై భారత్ వాలంటీర్లు, నెహ్రూ యువ కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్వయం సహాయక బృందాలు/ఎఫ్పీవోలు, ఇతర విభాగాలను ఈ కార్యక్రమంలో క్రియాశీలక భాగస్వాములను చేసి ప్రచారాన్ని విజయవంతం చేయనున్నారు. ప్రచారాన్ని పర్యవేక్షించడానికి ప్రతి జిల్లాకు జిల్లా స్థాయి అధికారుల ను నియమించారు. రాష్ట్ర స్థాయి అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాలతో సమన్వయం చేస్తూ ప్రచారం విజయవంతం చేసేందుకు కృషి చేస్తారు. సంబంధిత శాఖల్లో సాధారణ అధికారులు, సిబ్బందితో పాటు కన్సల్టెంట్లు, దిగువ స్థాయి వరకు ఉన్న ఇతర కాంట్రాక్టు సిబ్బందికి వర్క్ షాప్ నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాల్లోని గిరిజన పరిశోధనా సంస్థలు జిల్లా, బ్లాక్, గిరిజన ఆవాస స్థాయిలలో ఈ కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక తయారు చేసి అమలు చేయడంలో సాయపడతాయి.

పీఎం జన్మన్ మిషన్ తొమ్మిది కీలక మంత్రిత్వ శాఖలు/విభాగాలకు సంబంధించిన 11 క్లిష్టమైన అంశాలపై దృష్టి సారిస్తుంది. ఆర్థిక సంవత్సరం 2023-24 నుంచి 2025-26 వరకు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక (డీఏపీఎస్టీ) కింద రూ. 24,104 కోట్లు (కేంద్ర వాటా: రూ. 15,336 కోట్లు కాగా రాష్ట్ర వాటా: రూ. 8,768 కోట్లు) బడ్జెట్ కేటాయించారు.

పీవీటీజీల సమగ్ర అభివృద్ధికి కీలకమైన ఇతర పథకాలు, మంత్రిత్వ శాఖలు/విభాగాలతో కూడిన 10 అంశాలను గుర్తించారు. ఆధార్ నమోదు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ, పీఎం-జన్ధన్ యోజన, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, ఆయుష్మాన్ కార్డ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయడంతో పాటు వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కుల పెండింగ్ కేసులను పరిష్కరిస్తారు. డిసెంబర్ 15, 2023న జరిగిన జాతీయ మంథన్ శిబిరంలో కార్యక్రమ అమలు తీరుపై చర్చించారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 700 మందికి పైగా అధి కారులు తమ ఆలోచనలు పంచుకున్నారు. ప్రధాన కార్యదర్శులు, కార్యద ర్శులు, డైరెక్టర్లు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో ఈ ఏడాది జూలై 18, 19 తేదీల్లో పీఎం జన్మన్ కింద చేపట్టిన కార్యకలాపాల పురోగతిని సమీక్షించడానికి మరో సారి మంథన్ శిబిరం నిర్వహించారు. పీ ఎం జన్మన్ రెండో దశలో చేపట్టా ల్సిన నూతన కార్యక్రమాలపై చర్చించారు.

# నేషనల్ కోల్ మైన్స్ సేఫ్టీ రిపోర్ట్ పోర్టల్.. మెరుగైన భద్రత వైపు ఒక లీప్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:బొగ్గు కంపెనీల భద్రతా స్థితిని అంచనా వేయడానికి, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా, నేషనల్ కోల్ మైన్స్ సేఫ్టీ రిపోర్ట్ పోర్టల్ యొక్క కొనసాగుతున్న అభివృద్ధిని శుక్రవారం సమీక్షించారు.

సమీక్షా సమావేశానికి మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో పాటు కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, సీఐఎల్ అనుబంధ సంస్థల సీఎండీలు హాజరయ్యారు. శ్రీ అమృత్ లాల్ మీనా, అన్ని బొగ్గు గనులలో 100% సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు, "జీరో యాక్సిడెంట్, ఫెయిల్ ప్రూఫ్ సేఫ్టీ" సాధించడానికి మంత్రిత్వ శాఖ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. అఎఒ ఛైర్మన్ పోర్టల్‌ను ప్రదర్శించారు మరియు బొగ్గు గనులలో భద్రతా మెరుగు దలలను వేగవంతం చేయడానికి అధికారులు విలువైన అంతర్దృష్టులను అందించారు.

పోర్టల్ యొక్క ప్రదర్శన రెండు కీలక మాడ్యూల్‌లను ప్రదర్శించింది: యాక్సిడెంట్ మాడ్యూల్ మరియు సేఫ్టీ ఆడిట్ మాడ్యూల్. బొగ్గు తవ్వకంలో అనేక కార్యాచరణ మరియు వృత్తిపరమైన ప్రమాదాల దృష్ట్యా, గనులలో సురక్షితంగా పని చేయడానికి కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు అవసరం. బొగ్గు కంపెనీలు వారి విజన్ ఉ మిషన్‌కు అనుగుణంగా సమగ్ర భద్రతా విధానాన్ని అమలు చేయడానికి అంకితం చేయబడ్డాయి.

నేషనల్ కోల్ మైన్స్ సేఫ్టీ రిపోర్ట్ పోర్టల్ భద్రతా నిర్వహణలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. యాక్సిడెంట్ మాడ్యూల్ 24 గంటలు మరియు ప్రమాదాల సమర్థవంతమైన నిర్వహణతో సమీప-సమయ రిపోర్టింగ్‌ను ప్రారంభిస్తుంది, తక్షణ ప్రతిస్పందన మరియు సమగ్ర విశ్లేషణను నిర్ధారిస్తుంది. సేఫ్టీ ఆడిట్ మాడ్యూల్ ఆడిటింగ్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, బొగ్గు గనుల రంగం అంతటా భద్రతా పద్ధతులు మరియు ప్రోటోకాల్‌లను బలోపేతం చేస్తుంది మరియు ఈ అధునాతన మాడ్యూళ్లను ఏకీకృతం చేయడం ద్వారా, క్లిష్టమైన భద్రతా సవాళ్లను పరిష్కరించడం ద్వారా భద్రతా నిర్వహణ కోసం కొత్త బెంచ్‌మార్క్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు బొగ్గు-ఖూజలు బొగ్గు మంత్రి నాయ కత్వంలో సంభావ్య ప్రమాదా లను గుర్తించి మరియు తగ్గించే ప్రమా ద అంచనా విధానాల ద్వారా "గని భద్రత యొక్క సంస్కృతి"ని పెంపొం దించడా నికి కట్టుబడి ఉన్నాయి.

వినూత్న సాంకేతికతలు మరియు విధానాలను ఉపయోగించుకోవడం ద్వారా, బొగ్గు మంత్రిత్వ శాఖ భద్రత, ఉత్పాదకత సంస్కృతిని ప్రోత్సహించడం మరియు కోల్‌మైనింగ్ రంగంలోని ఉద్యోగులందరి శ్రేయస్సును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## పాఠశాలల్లో పిల్లల రక్షణ, భద్రతా మార్గదర్శకాలను అమలు చేయండి - కేంద్ర విద్యా శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 24:పాఠశాలలు, విద్యాసంస్థల్లో పిల్లలకు రక్షణ కల్పించేందుకు భారత ప్రభుత్వం, విద్యా శాఖ కట్టుబడి ఉన్నాయి. 2017లో దాఖలైన రిట్ పిటిషన్ (క్రిమినల్)నెం. 136, రిట్ పిటిషన్ (సివిల్) నెం. 874 లపై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు కల్పించే భద్రతను బలోపేతం చేసేలా, పాఠశాలల జవాబుదారీతనాన్ని పెంచేలా "పాఠశాల భద్రత-మార్గదర్శకాలు-2021"కు రూపకల్పన చేశారు. పోక్సో మార్గదర్శకాలకు అనుగుణంగా వీటిని పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ రూపొందించాయి. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల భద్రత విషయంలో యాజమాన్యాల బాధ్యతను ఇవి నిర్దేశిస్తాయి. అలాగే ప్రివెంటివ్ ఎడ్యుకేషన్, జవాబుదారీతనం, సమాచారం అందించే విధానం, న్యాయ నిబంధనలు, కౌన్సెలింగ్, సహకారం, సురక్షితమైన వాతావరణం తదితర అంశాలపై విధివిధానాలు తెలియజేస్తాయి. సులభంగా, సంఘటితంగా, సానుకూల ఫలితాలను సాధించడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.

పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం, భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు అక్టోబర్ 1, 2021 న అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు/అనుబంధ సంస్థలకు ఈ మార్గదర్శకాలు జారీ చేశాయి. పాఠశాలల్లో చిన్నారుల భద్రత, దాన్ని నిర్ధారించడంలో వివిధ విభాగాలకు చెందిన వారి బాధ్యతలను ఈ మార్గదర్శకాలు తెలియజేస్తాయి. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు అవసరమైతే తమకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. అయితే వాటిని తమకు తెలియజేయాలని సూచించాయి. ఈ మార్గదర్శకాలు పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

## ఫిర్యాదుల పరిష్కారంలో రైల్వే డివిజన్ మైలురాయి..

అమరావతి, ఆగష్టు 24 :విజయవాడ డివిజన్‌లోని సిబ్బంది విభాగం ఫిర్యాదుల పరిష్కారంలో గణనీయమైన మైలురాయిని సాధించింది, ఇప్పటి వరకు అందిన 2000 ఫిర్యాదులలో 1700 పరిష్కరించి, ఆకట్టుకునే 85% విజయం సాధించింది. సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ కట్టా ఆనంద్ నాయకత్వంలో, డిపార్ట్‌మెంట్ ఫిర్యాదుల పరిష్కారం కోసం అనేక ప్లాట్‌ఫారమ్‌లను ప్రారంభించింది.

పలు విభాగాలుగా సహకరించిన ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. డిపార్ట్‌మెంట్ అన్ని ఫిర్యాదులను సేకరించడంతోపాటు పరిష్కారానికి ప్రత్యేక సమయాన్ని కూడా కేటాయించింది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు.

బృందం యొక్క అంకితభావం కృషి ఫలితంగా 85% ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి, పారదర్శకత, జవాబుదారీతనం, సానుభూతి, సామర్థ్యం పెంపుదల మెరుగుపరిచిన ఫిర్యాదుల పరిష్కారానికి వారు తీసుకున్న చొరవతో మంచి ఫలితాలు వచ్చాయి. డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ ఉద్యోగుల సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపిన వారికి అభినందనలు తెలిపారు.

# సోదరీమణులకు మోదీ ప్రభుత్వం భుజం కలిపి నిలుస్తుంది: శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 24: త్రిపురలో వరద బాధితుల సహాయార్థం 'రాష్ట్ర విపత్తుల సహాయనిధి' (ఎస్‌డిఆర్ఎఫ్)కి కేంద్ర వాటాగా రూ.40 కోట్ల మేర నిధుల ముందస్తు విడుదలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా దేశీయాంగ-సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా పంపిన సందేశంలో "త్రిపురలో వరదల పరిస్థితి దృష్ట్యా శ్రీ మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విపత్తుల సహాయ నిధి (ఎస్‌డిఆర్ఎఫ్)లో తన వాటాకింద ముందస్తు సాయంగా రూ.40 కోట్ల మేర నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద బాధితుల రక్షణ-సహాయ కార్యక్రమాల్లో కేంద్రం పంపిన 11 'ఎన్‌డిఆర్ఎఫ్' బృందాలు, 3 సైనిక బృందాలతోపాటు 4 వైమానిక దళ హెలికాప్టర్లు కూడా పాలుపంచుకుంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఈ కష్టకాలంలో త్రిపురలోని మా సోదరసోదరీమణులు తిరిగి కోలుకునేందుకు మోదీ ప్రభుత్వం వారితో సదా భుజం కలిపి నిలబడుతుంది" అని పేర్కొన్నారు.

# మహానంది ఆలయ భూముల ఆక్రమణ.. స్వాధీనం చేసుకున్న అధికారులు



అమరావతి, ఆగష్టు 24 :నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది ఆలయ భూములను ఆక్రమించుకోవడంతో శనివారం దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో 3.78 ఎకరాల భూమి దేవస్థానంకు సంబంధించినది ఉంది.

ఆ భూమిలో రెండు ఎకరాల భూమిని కొంత మంది ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారు. ఈ సంఘటనపై 27మంది కోర్టులో కేసులు వేశారు. ఇందులో మూడు ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ తీర్పు మేరకు శనివారం ఉదయం దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ అధికారులు భూములను స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలంలో నిర్మించిన కట్టడాలను జేసీబీలతో తొలగిస్తున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొనకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించి గతంలో పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు.

# కిడ్స్ కాన్వెంట్ స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఇందులో భాగముగా చిన్నారులు శ్రీకృష్ణుని, గొల్ల భామ వేష ధారణలో అందర్నీ అక్కట్టుకున్నారు.

నృత్యాలతో కోలాటం, అటలతో అలరించారు. చిన్నారిలతో ఉట్టి కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ కాన్వెంట్ కరస్పాండంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, టీచర్స్ పాల్గొన్నారు.

# పోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన




రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని జ్యోతి బాపూలే పాఠశాల, జూనియర్ కళాశాలలో పోలీస్, ఐసీడీఎస్, మహిళా సాధికారత సిబ్బందితో కలిసి పొక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు మొదలైన వాటిపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, ఏఎస్సై సోనా, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను తరిమికొట్టడంలో యువతదే కీలక పాత్ర.. ఎస్పీ చెన్నూరి రూపేష్



సంగారెడ్డి, ఆగష్టు 24 : మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నిర్వహించిన ఫ్రీడం వాక్ లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై కలెక్టరేట్ నుండి కోర్టు కార్యాలయం వరకు యువతతో కలిసి 3 కిలో మీటర్ల వరకు ఫ్రీడం వాక్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ? డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టే ప్రక్రియలో భాగంగా జిల్లా పరిపాలన విభాగం, జిల్లా పోలీసు శాఖ, సహార హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం వాక్ లో సంగారెడ్డి పట్టణ ప్రజలు, ఔత్సాహికులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ఫ్రీడం వాక్ ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహార హాస్పిటల్స్ డైరెక్టర్ శంకర్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, యువజన సంఘాల నాయకులు కూన వేణు, సంగారెడ్డి నార్కోటెక్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఇంటలిజెన్స్ డి.ఎస్.పి మురళి, సంగారెడ్డి టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్స్, ఎస్సై సిబ్బంది, సహార హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్ల స్థితితో పాటు బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి నివేదించాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 24:ఆంధ్రప్రదేశ్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో కలుషిత ఆహారం తిని చాలామంది విద్యార్థులు, చిన్నారులు అనారోగ్యం పాలవడం, ముగ్గురు మరణించడంపై మీడియాలో వచ్చిన వార్తలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్పందించింది. ఆ రెండు ఘటనలపై వచ్చిన వార్తల ఆధారంగా ఆ కేసులపై సుమోటోగా విచారణ చేపట్టింది. చిత్తూరు అపోలో హెల్త్ యూనివర్శిటీలో కలుషిత ఆహారం కారణంగా 70 మంది విద్యార్థుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. వారు చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో ఘటనలో, అనకాపల్లి జిల్లాలోని ఓ అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందగా, మరో 37 మంది అస్వస్థతకు గురయ్యారు. వాళ్లకు అనకాపల్లి, విశాఖపట్నంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు అందిస్తున్నారు.

వార్తల్లో నివేదించిన అంశాల ప్రకారం, మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని జాతీయ కమిషన్ గుర్తించింది. ఆహార నాణ్యత ఉ ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ఆ రెండు సంఘటనలు సూచిస్తున్నాయి.

ఆ రెండు ఘటనలపై రెండు వారాల్లోగా సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. ఎఫ్ఐఆర్‌ల స్థితి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని నివేదించాలని సూచించింది. ఆ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తీసుకున్న లేదా ప్రతిపాదించిన చర్యలను కూడా నివేదికలో ప్రస్తావించాలని జాతీయ కమిషన్ ఆదేశించింది.

# పెరుగుతున్న దిగుమతులు ఆర్థిక శ్రేయస్సు మరియు డిమాండ్‌ను సూచిస్తున్నాయి: శ్రీ గోయల్



న్యూఢిల్లీ, ఆగష్టు 24:కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్, పశ్చిమ భారత ప్రాంతీయ మండలి (చిఎఖీఅ) యొక్క 38వ ప్రాంతీయ సదస్సులో భారతదేశ ఆర్థిక అభివృద్ధి యొక్క భవిష్యత్తు పథాన్ని వివరిస్తూ "విక్షిత్ భారత్ఏ 2047 - ది రోడ్ మ్యాప్" అనే అంశంపై ప్రసంగించారు. ఈరోజు ముంబైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఎఅంఎ).

ఈ సందర్భంగా స్వయంగా చార్టర్డ్ అకౌంటెంట్ అయిన శ్రీ గోయల్ మాట్లాడుతూ.. 'ఐసీఏఐ మనల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దింది' అని అన్నారు. కఠినమైన కోర్సు, ఇన్‌స్టిట్యూట్ నిరంతరం పునరుద్ధరించే అధిక నాణ్యత గల పాఠ్యాంశాలను కలిగి ఉంది, ఇది ఒక వృత్తిగా మార్చబడింది, ఇది కాలానుగుణంగా అభివృద్ధి చెందుతుంది మరియు విస్తృత ప్రపంచ దృక్పథంతో విషయాలను చూడటానికి సహాయపడుతుంది, అన్నారాయన. సిఏ మరియు లా విద్యార్థి చేపట్టే కోర్సులు దేశానికి సేవ చేయడానికి మరియు దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకునే సమయంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థను 3.5 ట్రిలియన్ల నుండి 35 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడానికి వారిని సిద్ధం చేస్తాయి. సీఏలందరూ విక్షిత్ భారత్‌కు అంబాసిడర్‌లుగా మారాలని, వారి కృషి వల్లే దేశాభివృద్ధి జరుగుతుందని అన్నారు. వచ్చే 6-8 ఏళ్లలో సీఏల సంఖ్య 10 లక్షలకు పెరుగుతుందని ఆయన తెలిపారు. ఐటి చట్టం మరియు ఇతర చట్టాలు మరియు నిబంధనలను నేరరహితం చేయడం, సమ్మతిని సులభతరం చేయడం మరియు వ్యాపారం చేయడం సులభం చేయడం కోసం వ్యాఖ్యలు మరియు సూచనలను అందించాలని ఆయన వారిని కోరారు. ఏఐ, డీప్ టెక్, మెషిన్ లెర్నింగ్ గురించి తెలుసుకోవాలని మరియు అన్ని కొత్త సాంకేతికతలను నేర్చుకోవాలని అతను వర్ధమాన సిఏకు సలహా ఇచ్చాడు.

ICAI సభ్యులను ఉద్దేశించి ఆయన ఇంకా మాట్లాడుతూ, "రాబోయే సంవత్సరాల్లో, 4 లక్షల+ సిఏలు భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో ముందంజలో ఉంటారు". దేశంలోని రైతులు, ఫ్యాక్టరీ కార్మికులు, వైద్యులు, ఇంజనీర్లు మరియు వివిధ నిపుణులు భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు మాంద్యం మరియు అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నప్పుడు భారతదేశం నేడు ప్రపంచంలో విలువైన స్థానంలో ఉందని శ్రీ గోయల్ అన్నారు. భారతదేశం ఎడారిలో ఒయాసిస్ లాంటిదని ఆయన అన్నారు. ఇటీవల ఐఎంఎఫ్ భారతదేశ వృద్ధి రేటును 7 శాతంగా పేర్కొంది. "భారతదేశం రెండంకెలలో ఎదగాలనేదే నా కోరిక" అన్నారాయన. ద్రవ్య, ఆర్థిక విధానాల కలయికతో భారత్‌లో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో యుద్ధాలు జరిగినప్పటికీ, భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరియు ఎగుమతులు వృద్ధి చెందుతున్నాయని శ్రీ గోయల్ పేర్కొన్నారు. దిగుమతులు కూడా పెరుగుతున్నాయి, ఇది ఆర్థిక శ్రేయస్సు మరియు డిమాండ్‌ను సూచిస్తుంది, ఇది పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది మరియు దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుంది. "మేము బలమైన స్థూల-ఆర్థిక పరిస్థితిని కలిగి ఉండగలిగాము. ప్రపంచ సంస్థలు భారతదేశ వృద్ధి కథనాన్ని విశ్వసించాయి" అని కేంద్ర మంత్రి తెలిపారు.

కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఇంకా మాట్లాడుతూ, గత పదేళ్లలో, అనేక ప్రాథమిక అవసరాలు తీర్చబడిన ఆర్థిక వ్యవస్థ యొక్క స్కైస్క్రాపర్‌ను నిర్మించడానికి బలమైన పునాది వేయబడిందని మరియు 1.4 బిలియన్ భారతీయులు ఉజ్వల భవిష్యత్తును సాధించాలని కలలు కంటున్నారని అన్నారు.

# ఎఫ్ఐఆర్‌ల స్థితి మరియు ఫుడ్ పాయిజనింగ్ బాధితుల ఆరోగ్య స్థితిని చేర్చడానికి నివేదిక

న్యూఢిల్లీ, ఆగష్టు 24:జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఔఊఖీఅ), భారతదేశం, 19 మరియు 21 ఆగస్టు, 2024 తేదీలలో, ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే రెండు ఆరోపించిన ఫుడ్ పాయిజనింగ్ సంఘటనల గురించి మీడియా నివేదికలను స్వయంచాలకంగా స్వీకరించింది. చిత్తూరు అపోలో హెల్త్ యూనివర్శిటీలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా 70 మంది విద్యార్థుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. వారు చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మరో ఘటనలో అనకాపల్లి జిల్లాలోని ఓ అనాథాశ్రమంలో ఫుడ్ పాయిజన్‌తో ముగ్గురు చిన్నారులు మృతి చెందగా, 37 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని అనకాపల్లి, విశాఖపట్నంలోని వివిధ ఆసుపత్రుల్లో చేర్పించారు.

వార్తా నివేదికల్లోని అంశాలు నిజమైతే, బాధితుల మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన సమస్యను లేవనెత్తుతున్నాయని కమిషన్ గమనించింది.

రెండు సంఘటనలు సరైన ఆహార నాణ్యత మరియు ఖైదీల ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నాయి.

దీని ప్రకారం రెండు వారాల్లోగా రెండు విషయాలపై సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది.

ఇందులో ఎఫ్ఐఆర్‌ల స్థితి మరియు బాధితుల ఆరోగ్య స్థితిని చేర్చాలని భావిస్తున్నారు. అటువంటి బాధాకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తీసుకున్న/ప్రతిపాదించిన చర్యలను కూడా నివేదిక ప్రస్తావించాలి.

# మనం నైపుణ్యాన్ని ఆకాంక్షించేలా చేయాలి: శ్రీ జయంత్ చౌదరి



న్యూఢిల్లీ, ఆగష్టు 24:కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌదరి ఈరోజు ముంబైలోని సియోన్‌లో పునరుద్ధరించబడిన నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నైపుణ్యాలు, వ్యవస్థాపకత, ఉపాధి మరియు ఆవిష్కరణ, ప్రభుత్వం కూడా పాల్గొన్నారు. మహారాష్ట్ర, శ్రీ. మంగళ్ ప్రభాత్ లోధా.

నూతన భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌదరి మాట్లాడుతూ, "ఈ 60 ఏళ్ల ప్రతిష్ఠాత్మక సంస్థ ఇప్పుడు చాలా సంతోషకరమైన క్షణం. కొత్త భవనం వచ్చింది. మా భాగస్వాములైన టాటాలు కూడా ఈ రోజు ఇక్కడ ఉన్నారు మరియు అదే ప్రాంగణంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ కూడా సృష్టించబడుతోంది.

నైపుణ్యం యొక్క ప్రాముఖ్యత గురించి మంత్రి వివరిస్తూ, "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఎర్రకోట ప్రాకారాల నుండి నైపుణ్యం గురించి ఉత్సాహంగా మాట్లాడారు మరియు ఫలితంగా ఈ రంగానికి కొత్త శక్తి లభించింది. మనం నైపుణ్యాన్ని ఆకాంక్షించేలా చేయాలి. 12వ తరగతి తర్వాత పిల్లలు డిగ్రీకి బదులు ఒకేషనల్ కోర్సు లేదా స్వల్పకాలిక ఐటీఐ కోర్సు చేయాలని కోరుకునే వాతావరణాన్ని మనం సృష్టించాలి. ఎవరైనా ముంబై యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు చేస్తుంటే, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ కింద విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు లేదా అప్రెంటిస్‌షిప్‌ల నుండి 50% క్రెడిట్‌లతో కలిపి 50% అకడమిక్ క్రెడిట్‌ల సౌకర్యం అందించబడిందని ఆమె/అతను తెలుసుకోవాలి. ఈ కొత్త అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

స్కిల్లింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్థితి గురించి శ్రీ చౌదరి మాట్లాడుతూ, "మహారాష్ట్రలో 1000 కంటే ఎక్కువ ఐటిఐలు ఉన్నాయి, ఇవి దేశంలోని ఐటిఐలలో దాదాపు 66% ఉన్నాయి. ఇది మనందరికీ పెద్ద బాధ్యత మరియు మేము ఈ ఐటిఐలను సంస్కరించాలి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించాలి మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మా బోధకులకు శిక్షణ ఇవ్వాలి.

# నెక్స్ట్ టార్గెట్ ఎమ్మెల్యే పల్లా .. బఫర్ జోన్‌లో అనురాగ్ వర్శిటీ నిర్మాణాలు

**-పోచారం పిఎస్ లో అనురాగ్ వర్శిటీపై ఫిర్యాదు**

**-స్థలాన్ని ఆక్రమించారంటూ ఇరిగేషన్ శాఖ సీరియస్**

**-చర్యలకు రంగం సిద్ధం చేస్తున్న అధికారులు**

హైదరాబాద్, ఆగషు 24 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి షాక్ తగిలింది. బఫర్ జోన్లో అనురాగ్ యునివర్సిటీ నిర్మించారని ఫ్లలాపై కేసు నమోదు అయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వెంకటాపురంలో ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీ బఫర్ జోన్ లో నిర్మించారని పోచారం పీఎస్ లో ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పరమేశ్వర్ ఫిర్యాదు చేశారు. బఫర్ జోన్ లో యూనివర్సిటీ నిర్మించారని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అలాగే ఇరిగేషన్ శాఖ కూడా పల్లాకు నోటీసులు జారీ చేసింది.. వర్శిటీలోని బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరింది.

# కేంద్ర మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా టెలికాం సర్వీస్ ప్రొవైడర్లపై ఎస్ఏసి రెండవ సమావేశం



న్యూఢిల్లీ, ఆగష్టు 24:ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్స్ మరియు డెవలప్‌మెంట్ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియాతో పాటు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ పై ఇటీవల ఏర్పాటు చేసిన వాటాదారుల సలహా కమిటీతో శుక్రవారం రెండవ సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ చౌరవ భారతదేశం యొక్క టెలికమ్యూనికేషన్ పర్యావరణ వ్యవస్థ యొక్క భవిష్యత్తును విస్తరించడంలో మరియు ఆకృతి చేయడంలో మరియు సమగ్రమైన మరియు సహకార విధాన నిర్ణయాధికారాన్ని ప్రోత్సహించడంలో వాటాదారులందరినీ నిమగ్నం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

TSPపై మొదటి SAC సమయంలో, కొన్ని ఫోకస్ ప్రాంతాలు గుర్తించబడ్డాయి. నేటి సమావేశంలో, అంతర్జాతీయ ప్రమాణాలు మరియు ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ మరియు స్టాండర్డ్ ఎసెన్షియల్ పేటెంట్ లో భారతదేశం యొక్క వాటా, టెలికాంలో కనెక్టివిటీ అంతరాలు మరియు టెలికాం సేవల నాణ్యతపై చర్చలు జరిగాయి.

SAC సభ్యులు 'భారతదేశ అవసరాలకు' పరిశోధనను క్రమపద్ధతిలో సమలేఖనం చేయాలని నొక్కిచెప్పారు మరియు శక్తివంతమైన ప్రమాణాల సంఘాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశం ఇప్పటికే భారత్6జి విజన్ మరియు భారత్6జి అలయన్స్ ప్రారంభించడం, పేటెంట్ మరియు మద్దతు ఫ్రేమ్‌వర్క్, టెస్ట్‌బెడ్‌లను ప్రారంభించడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టింది మరియు భారతదేశాన్ని ప్రోత్సహించే ప్రపంచ ప్రమాణాలకు మొత్తం 6ఉ పేటెంట్‌ల లో 10% మరియు 1/6 వంతు సహకారాన్ని సాధించడానికి దేశం ఆకాంక్షించవచ్చు. అవసరాలు. ాంఅ దానిని సాధించడానికి 3 సంవత్సరాల రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించింది.

భారతదేశం డీప్ టెక్ లీడర్‌గా ఎదగాలంటే, విశ్వసనీయమైన కనెక్టివిటీతో వైర్‌లైన్ మరియు ఇంటెలిజెంట్ వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌లు రెండింటిలోకి ప్రవేశించడం చాలా కీలకమని ాంఅ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దేశంలో 100% బ్రాడ్‌బ్యాండ్ కవరేజీ మార్గంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు TSPలు సపోర్టివ్ పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను కోరాయి. టెలికాం సేవల నాణ్యతను మెరుగుపరచడానికి వివిధ కారణాలు మరియు సాధ్యమయ్యే చర్యలను కూడా చర్చించారు.

మంత్రి శ్రీ సింధియా SAC సభ్యులను చర్చించిన లక్ష్యాలను సాధించడానికి ఒక క్లిష్టమైన మార్గాన్ని నిర్వచించాలని మరియు దానిని సాధించడంలో ప్రభుత్వంతో సహా వివిధ వాటాదారుల కోసం వారు చూసే పాత్రలను నిర్వచించాలని కోరారు. పౌరులు నాణ్యమైన టెలికాం సేవలను పొందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన TSPను ప్రోత్సహించారు.

DoTకి సంబంధించిన వివిధ విషయాలపై విలువైన అంతర్దృష్టులను అందించడానికి మంత్రి సింధియా ఆరు విభిన్నమైన వాటాదారుల సలహా కమిటీలను ఏర్పాటు చేశారు. టెలికమ్యూనికేషన్ రంగానికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వంతో స్థిరమైన రెండు-మార్గం సంభాషణను సులభతరం చేయడం వారి లక్ష్యం. పరిశ్రమ ఆలోచనా నాయకులు, టాప్ అఖాలు, విద్యావేత్తలు, పరిశోధకులు, వ్యవస్థాపకులు మరియు స్టార్టప్‌లు ఆరు సలహా కమిటీలలోసభ్యులుగా ఉన్నారు.

# అన్నదాన భాగ్యం పూర్వ జన్మ సుకృతం : ఢిల్లీరావు..



అమరావతి, ఆగష్టు 24 :అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యే అవకాశం కలగడం పూర్వ జన్మ సుకృతమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి తాడేపల్లి లోని రివర్ బ్రీజ్ అపార్ట్ మెంట్ వాసులు నన్నపనేని శివన్నారాయణ, అరుణ, దద్దనాల సూర్యనారాయణ రావు, అనిత దంపతుల ఇంట జరిగిన విజయేంద్ర, రమ్యతేజల వివాహ సందర్భంగా 10 టన్నుల కూరగాయలను విరాళంగా అందించారు.

కూరగాయల వాహానానికి శనివారం ఢిల్లీరావు రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీ

ఉండదన్నారు. మనం చేసే ప్రతి పని వెనుక భగవంతుని సహకారం ఉంటుందని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన కీర్తిశేషులు మండవ కుటుంబరావు వంటి వ్యక్తుల ఆశయాలను కొనసాగిస్తున్న మరడ నాగేంద్రను అభినందించారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. మానవ సేవ చేస్తే మాదవ సేవ చేసినట్లేనన్నారు.

జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి విలువ మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. ధార్మిక సేవలో పాల్గొనడం, కార్యక్రమాలు నిర్వహించడంలో ఉండే ఆనందం అంతులేని సంతోషాన్ని, మానసికంగా మన మనసుల్లో సానుకూలమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని శాస్త్రవేత్తలు సైతం వివిధ పరిశోధన ద్వారా గుర్తించారని తెలిపారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంతోషం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. శుభకార్యాలు నిర్వహించుకునే సమయంలో పెట్టే ఖర్చులో కొంత యిటువంటి అద్వితీయ వితరణకు సహాయం అందించాలన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలు నారాయణరావు దంపతులు అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ సభ్యులు, పలువురు ధార్మిక, ఆధ్యాత్మికవాదులు పాల్గొన్నారు.

# షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి.. మాజీ మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, ఆగష్టు 24 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీని అమలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా సంగేమ్ మండలం కాపులకనపర్తి సొసైటీ ఎదుట నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ? కాంగ్రెస్ వైఖరితో రాష్ట్రంలోని రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని వాపోయారు. వారికి ధైర్యం చెప్పాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎదుటివారిపై అనాలోచితంగా మాట్లాడుతూ నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారని దుయ్యబట్టారు.

ఉద్యమంలో రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కేసీఆర్ ప్రభుత్వం అన్నీ అమలు చేసి చూపించిందని, దేశంలో గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ఇన్ని చేసిన కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్న ఆలోచనతోనే రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో 40వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, క్యాబినెట్‌లో మాత్రం 31వేల కోట్లు కేటాయించారని, బడ్జెట్‌లో 17వేల కోట్లు కేటాయించారని, తీరా చూస్తే 7500 కోట్లు మాత్రమే మాఫీ చేశారని, ఇదెక్కడి లెక్క అని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తిగా చేశామని రేవంత్‌రెడ్డి ప్రకటనలు చేస్తున్నారని, మరోవైపు ఆర్థిక మంత్రి ఇంకా చేయలేదు, చేస్తున్నామని మాట్లాడుతున్నారని, ఖమ్మంలో మరో మంత్రి 30శాతం మందికే ఇచ్చామని, ఇంకా చేస్తామంటున్నారని, మాఫీ లెక్కలపై ప్రభుత్వానికే క్లారిటీ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సీజన్ ప్రారంభంలో రోహిణి కార్తెలో రైతులకు రైతుబంధు అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ మాత్రం పంట కోతల సమయంలో ఇచ్చిందని, ఈ యేడాది ఇంత వరకు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజలు, రైతులందరూ కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి తప్పు చేశామని బాధపడుతున్నారని, తాము ఎక్కడికి వెళ్లినా ఇదే విషయాన్ని మాట్లాడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో ప్రతిపక్షం అంతకంటే ముఖ్యమని, కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నింటినీ అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మత్తీ

# సాగర్ కాల్వలో ముగ్గురు గల్లంతు.. ఒక విద్యార్థి మృతి

అమరావతి, ఆగష్టు 24 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా దర్శి మండలం కొత్తపల్లిలో ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. గల్లంతైన విద్యార్థుల్లో ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. సాగర్ ప్రధాన కాలువలో ఈతకు దిగిన ఈ ముగ్గురూ ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకుపోయారు..

ఘటనపై సమాచారం అందించడంతో గజ ఈతగాళ్ల సాయంతో అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా.. ఒకరి మృతదేహం లభ్యమైంది. మిగతా ఇద్దరు విద్యార్థుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాఘవ లారెన్స్



తిరుపతి, ఆగష్టు 24 :కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని కోలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ సమయంలో స్వామివారి సేవలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకునాడు.

ఇక లారెన్స్‌కు టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అయితే తిరుమలకు వచ్చిన లారెన్స్‌ను చూసిన అభిమానులు భక్తులు సెల్ఫీల కోసం పోటీ పడ్డారు.

సినిమాల విషయానికి వస్తే.. లారెన్స్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కాంచన 4. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు

రాఘవ లారెన్స్. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. ఈ మూవీలో కథానాయికగా సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు.

# జ్యువెలరీ షాప్‌ను దోచుకున్న సాయుధ దుండగులు.. కాల్పుల్లో యజమాని మృతి



జైపూర్, ఆగష్టు 24 :సాయుధ దుండగులు జ్యువెలరీ షాప్‌ను దోచుకున్నారు. వారు జరిపిన కాల్పుల్లో షాపు యజమాని మరణించాడు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రాజస్థాన్‌లోని భివాడిలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 23న సాయంత్రం ఏడు గంటల సమయంలో ముఖాలకు ముసుగులు ధరించిన ఐదుగురు సాయుధులు కారులో కమలేష్ జ్యువెలర్స్ వద్దకు వచ్చారు. బయట ఉన్న సెక్యూరిటీ గార్డును కర్రతో కొట్టి అతడి వద్ద ఉన్న గన్‌ను లాక్కొన్నారు.

కాగా, నగల షాపులోకి ప్రవేశించిన దుండగులు 48 ఏళ్ల యజమాని జై సింగ్‌పై దాడి చేశారు. అతడి కుమారుడు వైభవ్, షోరూమ్ సిబ్బందిని కొట్టి బంధించారు. వెంట తెచ్చిన రెండు బ్యాగుల్లో లక్షల విలువైన బంగారం, వెండి నగలను దోచుకున్నారు. పారిపోయేందుకు ప్రయత్నించగా జై సింగ్ సోదరుడు మధుసూదన్ బయటి నుంచి అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో దుండగులు పలుమార్లు కాల్పులు జరిపారు. ఈ గందరగోళంలో నగల షోరూమ్ లోపల ఒక బ్యాగ్‌ను వదిలేసిన దుండగులు మరో బ్యాగ్‌తో కారులో హర్యానా వైపు పారిపోయారు. మరోవైపు దుండగుల తుపాకీ కాల్పుల్లో జ్యువెలరీ షాప్ యజమాని జై సింగ్, అతడి సోదరుడు మధుసూదన్, గార్డు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ జై సింగ్ మరణించాడు. మధుసూదన్‌కు భివాడిలో, వెన్నెముకలో బుల్లెట్ దిగిన గార్డును గురుగ్రామ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

కాగా, ఈ సంఘటనపై స్థానిక నగల వ్యాపారులు ఆందోళనకు దిగారు. రహదారిని దిగ్బంధించి నిరసన తెలిపారు. నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా.. ఏకకాలంలో 2 లక్షల మాఫీ చేయాలని డిమాండ్



ఆర్మూర్, ఆగష్టు 24 : ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు.

రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు.

ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు.

రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తోపాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు.


ఆహ్వానం

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా - శ్రీ త్యాగరాయ గానసభ

(వ్యవస్థాపకులు : డా॥ వంగూరి చిట్టెన్‌రాజు, అమెరికా) సంయుక్త ఆధ్వర్యంలో



25-08-2024 ఆదివారం సా॥ 5:30 గం॥లకు, కళా సంగీత నృత్య వేదిక, మొదటి అంతస్తు

(నూతనంగా నిర్మించిన కళామందిరం - లిఫ్ట్ సౌకర్యం కలదు), శ్రీ త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాదు

నెలనెలా తెలుగు వెన్నెల 181వ కార్యక్రమం

వాఙ్మయ చరిత్రలో కొన్ని వ్యాస ఘట్టాలు మరియు కొన్ని విశేషాంశాలు-గ్రంథకర్త, విద్యారత్న డా॥ ఏల్చూరి మురళీధరరావు (న్యూ ఢిల్లీ) గారిచే మహాకవి ఏర్చూరి సింగనామాత్యుడు (శ్రీమహాభాగవతంలో జాతీయ మహాకవి బమ్మెర పోతనామాత్యులవారితో భాగస్వామ్యం పంచుకున్న మహాకవిని గురించిన విశేషాలతో 'సాహిత్య ప్రసంగం'



11 కథా సంకలనాలు, 15 నవలలు మరియు ఒక వ్యాస సంపుటి రచించిన, ప్రముఖ రచయిత్రి శ్రీమతి గంటి భానుమతి గారి 'నేను-నా రచనలు' ప్రసంగం

సభాధ్యక్షులు : శ్రీ కళా జనార్దనమూర్తి గారు, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

స్వాగతోపన్యాసం : కళాబ్రహ్మ, శిరోమణి డా॥ వంశీ రామరాజు గారు, మేనేజింగ్ ట్రస్టీ - వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (భారతదేశ విభాగం)

సభానిర్వహణ : శ్రీమతి శ్రీపేరి గారు, రచయిత్రి

కళా శారద దీక్షితులు, ప్రధాన కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ

డా॥ తెన్నేటి సుధాదేవి, చైర్‌పర్సన్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (భారతదేశ విభాగం)

శైలజ సుంకరపల్లి, ట్రస్టీ, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (భారతదేశ విభాగం)

ఈ కార్యక్రమాన్ని ద్వారా వీక్షించవచ్చు.


## డాక్టర్ మన్సుఖ్ మాండవియా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశవ్యాప్త క్రీడలలో పాల్గొనడానికి క్లారియన్ కాల్ ఇచ్చారు

న్యూఢిల్లీ, ఆగష్టు 24:కేంద్ర యువజన వ్యవహారాలు ఢ క్రీడలు మరియు కార్మిక ఢ ఉపాధి మంత్రి, డాక్టర్ మన్సుఖ్ మాండవియా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పౌరులందరూ కనీసం ఒక గంట పాటు బహిరంగ క్రీడలలో పాల్గొనాలని ఒక స్పష్టమైన పిలుపు ఇచ్చారు.

''ఖేలేగా ఇండియా, ఖిలేగా ఇండియా" (భారతదేశం ఆడినప్పుడు, భారతదేశం వికసిస్తుంది) అనే ప్రధాన మంత్రి మాటల నుండి స్ఫూర్తి పొందిన డాక్టర్ మాండవ్య, ''భారతదేశాన్ని ఫిట్ నేషన్‌గా మార్చాలనేది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కల. ఫిట్ ఇండియా ఉద్యమం, ఊహించినది. అతని ద్వారా, ఇది ప్రతి పౌరుడి కోసం ఒక కార్యక్రమం, మరియు ఈ సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగే ఈ వేడుకలో భాగం కావాలని నేను మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను."

ప్రధానమంత్రి ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి హైలైట్ చేశారు, ప్రతి భారతీయుడి బాధ్యత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు చురుకుగా ఉండటం అని నొక్కి చెప్పారు. "ఏదైనా క్రీడ ఆడండి, ఫిట్‌గా ఉండండి!" ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

జాతీయ క్రీడా దినోత్సవం అనేది మన క్రీడాకారులను గౌరవించే అవకాశం మాత్రమే కాకుండా, క్రీడలు మనం సమతుల్యమైన మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎలా కొనసాగించడంలో సహాయపడతాయో కూడా గుర్తుచేస్తుందని డాక్టర్ మాండవ్య హైలైట్ చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబం, స్నేహితులతో కలిసి క్రీడల్లో పాల్గొనాలని, ఫిట్‌గా, చురుకైన భారతదేశాన్ని నిర్మించే దిశగా అడుగులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని మన క్రీడా దిగ్గజాలు అంతర్జాతీయ వేదికపై దేశానికి అవార్డులను తీసుకురావడంలో వారి కృషికి తగిన నివాళిగా జరుపుకుంటారు.

# ఏపీలో బహుళార్థక పరిశ్రమలను స్వాగతించేందుకు రాష్ట్రం సిద్ధం : మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, ఆగష్టు 24 : ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందనిమంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆర్థికాభివృద్ధి, ప్రజలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో బహుళ భారీ పరిశ్రమలను స్వాగతించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పూజలు అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.

కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరికి శ్రీవారి ఆశీస్సలు మెండుగా ఉండాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పారిశ్రామిక వృద్ధిని సాధిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సజావుగా, విజయవంతమైన అభివృద్ధి జరగాలని, పౌరుల శ్రేయస్సును కోరుతూ శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు.

### తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 69,098 మంది శ్రీవారిని దర్శించుకోగా 34,707 మంది తలనీలాలు సమర్పించుకున్నారని టీటీడీ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.56 హుండీకి ఆదాయం వచ్చిందన్నారు .

# తిరుమలలో అదనపు ఈవో విస్తృత తనిఖీలు..
# టీటీడీ సౌకర్యాలపై భక్తులకు అవగాహన

తిరుపతి, ఆగష్టు 24 : టీటీడీఅదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి శనివారం తెల్లవారుజామున తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, కృష్ణతేజ సర్కిల్, నారాయణగిరి ఉద్యనవనాల్లోని షెడు, క్యూ లైన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై భక్తులకు అవగాహన కల్పించారు.

కంపార్టుమెంట్లలో వడ్డించిన ఉప్మా రుచికరంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు అందించే విధానాన్ని పరిశీలించి, కంపార్టుమెంట్ల వెలుపల ఉన్న బోర్డులపై భక్తులకు అందించే ఆహార పానీయాలు, సమయాలను పేర్కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కంపార్టుమెంట్లను నిరంతరం పర్యవేక్షించి ఎక్కడా జాప్యం లేకుండా భక్తులను దర్శనానికి వదలాలన్నారు. వీక్యూసీ కంపార్టుమెంట్ల నుంచి భక్తులను దర్శనానికి పంపిన వెంటనే, మరింత మెరుగైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కృష్ణ తేజ సర్కిల్ వద్ద భక్తులు క్యూ లైన్ ల లోకి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేటు టాక్సీ, జీప్ డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని గమనించి, డ్రైవర్లను హెచ్చరించారు. భవిష్యత్తులోఅనధికారిక పార్కింగ్ నివారించేందుకు, స్థానిక పోలీసులతో చర్చలు జరపాలని టీటీడీ విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. అదనపు ఈవో వెంట ఏఈవోలు గంగాధరం, మునిరత్నం, అధికారులు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర పథకాలతో నిరుద్యోగ యువతకు చేయూత.. కలెక్టర్ రంజిత్ బాషా



కర్నూలు, ఆగష్టు 24 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిరుద్యోగ పేద యువతకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనతో చేయూతనందించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ? జిల్లాలో పండిస్తున్న టమోటా, ఉల్లి, తదితర ఉత్పత్తుల మార్కెటింగ్, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా యూనిట్ల స్థాపనకు రూ.10లక్షల రుణం మంజూరులో రూ. 3.50 లక్షల సబ్సిడీ ఉందన్నారు. ఇలాంటి పథకాలను యువత వినియోగించుకునేలా అధికారులు తగిన సహకారం అందజేయాలన్నారు. ఈ పథకం ద్వారా ఆదోని, పత్తికొండ తదితర ప్రాంతాల్లో చిన్న చిన్నటమోటా, ఉల్లి స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. టమోటాను ఒక వారం రోజులు నిల్వ చేయగలిగితే, ఇక్కడి నుండి హైదరాబాద్ కు పంపిస్తే, రైతులకు లాభం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 20 రోజుల్లోపు ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికతో తన వద్దకు రావాలని కలెక్టర్ మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, డీఆర్డీఏ, హార్టికల్చర్, ఫిషరీస్ అధికారులను ఆదేశించారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా యూనిట్ల స్థాపనకు యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చేలా పథకం వివరాలతో పత్రికా ప్రకటన జారీ చేయాలని, అలాగే కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఈ పథకం కింద రుణాల మంజూరుకు బ్యాంకులు తిరస్కరించిన దరఖాస్తులపై సమీక్ష చేయడానికి సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎంఈజీపీ పోర్టల్ లో ఎల్డీఎం కు యాక్సెస్ ఉండేలా మార్పు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.

పారిశ్రామిక ప్రోత్సాహకాలు రూ.4.11 కోట్లకు ఆమోదం..

పారిశ్రామిక ప్రోత్సాహకాలకు సంబంధించిన 53 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.4,11,87,512లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

పెట్టుబడి రాయితీ క్రింద 34 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,64,61,414లు, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 12 దరఖాస్తులకు సంబంధించి రూ.17,34,513లు, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 07 దరఖాస్తులకు సంబంధించి రూ.29,91,585లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు.

జనరల్ క్రింద 16, ఎస్సీ క్రింద 30, ఎస్టీ క్రింద 4, ఓబీసీ క్రింద 3, మొత్తంగా 53 క్లెయిమ్స్ కు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, పరిశ్రమ శాఖ జీఎం మారుతీ ప్రసాద్, ఏపిఐఐసి జీఎం సోమశేఖర్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణరెడ్డి, కాలుష్య నియంత్రణ అధికారి ముని ప్రసాద్, ఎల్డీఎం రామచంద్రరావు, మత్స్యశాఖ అధికారి శ్యామల, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సలహాదారుడినంటూ నమ్మిస్తూ మోసాలు

-ముఠాలో ఆర్డీఓగా నటించిన ఓ మహిళ

-గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన రాచకొండ పోలీసులు



హైదరాబాద్, ఆగష్టు 24:ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మాట్లాడుతున్నా.. మావాడికి ఉద్యోగం ఇవ్వండి? మా వాడికి మంచి పోస్టింగ్ ఇవ్వండి.. అంటూ అధికారులను బురిడీ కొట్టిస్తూ, కోట్ల రూపాయలు దండుకుంటున్న ఒక ముఠాను మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉద్యోగుల బదిలీలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ ఈ ముఠా నమ్మిస్తూ సుమారు 110 మంది నుంచి రూ. 1.29 కోట్లు వసూలు చేసిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు.

శుక్రవారం ఎల్బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. భువనగిరి మండలం హుస్నాబాద్‌కు చెందిన అనుగు సురేందర్‌రెడ్డి కుషాయిగూడ జెడ్‌పీహెచ్ఎస్‌లో మిడ్ డే మిల్స్ ఏజెన్సీని నిర్వహిస్తున్నాడు. 2023, నవంబర్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అప్పట్లో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తానంటూ నమ్మించి.. అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు.

ఇందుకు తనకు తెలిసిన కీసరకు చెందిన మెరినా రోజ్, పోచారం నివాసి అంజయ్య, వెంకటేష్, గోపాల్ నాయక్, హర్షిణి రెడ్డితో ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేశాడు. హర్షిణి రెడ్డి ఆర్డీఓగా నటిస్తూ.. ఫోన్లలో మాట్లాడుతోంది. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామంటూ నమ్మించి.. 98 మంది నుంచి రూ.1.04 కోట్లు వసూలు చేశారు. ఇండ్ల కోసం బాధితులు ప్రశ్నించగా.. ఆర్డీఓగా హర్షిణిరెడ్డి మాట్లాడుతూ.. ఇండ్లు వచ్చేస్తాయంటూ చెప్పారు.

విద్యాశాఖలో బదిలీలంటూ..

ఎన్నికలు పూర్తయ్యాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రధాన నిందితుడైన సురేందర్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి సలహాదారు అయిన వేం నరేందర్‌రెడ్డిగా అవతారమెత్తాడు. గురుకుల పాఠశాలల అధికారుల వద్దకు ముఠాలో ఒకడైన అంజయ్యను పంపించి.. అక్కడి అధికారులతో ఫోన్‌లో మాట్లాడాడు. తాను వేం నరేందర్‌రెడ్డినని, మా వాడికి ఏదైనా ఉద్యోగం చూడండంటూ సూచించాడు. అధికారులు సైతం నిజమని నమ్మారు. అయితే, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలే ఉంటాయంటూ ఆయనకు ఫోన్‌లో చెప్పారు. ఫోన్‌లో మాట్లాడింది నరేందర్‌రెడ్డి అని నమ్మిన అక్కడి అధికారులు తమకు మంచి పోస్టులు ఇప్పించాలని, ఇందుకు నరేందర్‌రెడ్డిని సహాయం చేయమని అక్కడికి వెళ్లిన అంజయ్యతో మధ్యవర్తిత్వం చేయించారు.

ఫోన్‌లో మాట్లాడిన సురేందర్.. విద్యాశాఖలోని ఏడుగురు అధికారులను సైతం బదిలీ చేయిస్తానంటూ రూ. 7 లక్షలు వసూలు చేశాడు. ఈ విషయం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ (గురుకుల) వరకు వెళ్లింది. సెక్రటరీతోనూ వేం నరేందర్‌రెడ్డినంటూ.. సురేందర్‌రెడ్డి మాట్లాడాడు. ఫోన్‌లో మాట్లాడిన విధానాన్ని బట్టి.. నరేందర్‌రెడ్డి కాదని అధికారులు గుర్తించి.. రాచకొండ పోలీసులకు సమాచారమిచ్చారు. అలాగే, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలోనూ ఉద్యోగాలిప్పిస్తామంటూ ఇద్దరి వద్ద నుంచి రూ. 18.5 లక్షలు, డబుల్ బెడ్రూం, బదిలీలు, ఉద్యోగాల పేరుతో దాదాపు రూ. 1.29 కోట్లు సురేందర్‌రెడ్డి ముఠా వసూలు చేసింది.

బెట్టింగ్‌లో కోటి రూపాయలు..

ఈ ముఠాలో ఉన్న ఐదుగురికి వేలల్లో ఇచ్చిన సురేందర్‌రెడ్డి.. మిగతా డబ్బంతా తన సొంతానికే వాడుకున్నాడు. రూ. 1.29 కోట్ల మోసంలో రూ.1.05 కోట్లు సురేందర్‌రెడ్డి వాడుకోగా.. అందులో కోటి రూపాయలు క్రికెట్ బెట్టింగ్ కోసమే వెచ్చించినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాలోనే ఈ కోటి రూపాయలు డిపాజిట్ చేసి.. వాటిని బెట్టింగ్‌ల కోసం సురేందర్ వాడుకున్నాడని సీపీ వెల్లడించారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం నకిలీ పట్టాలు తయారు చేశారని, ప్రభుత్వానికి సంబంధించిన రబ్బర్ స్టాంపులు కూడా నకిలీవి తయారు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ మేరకు ఘట్‌కేసర్, కీసర ఠాణాల్లో మూడు కేసులు నమోదు కావడంతో మల్కాజిగిరి ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి నేతృత్వంలోని బృందం, కీసర పోలీసులతో కలిసి ఈ ముఠా కోసం గాలించి పట్టుకుందని సీపీ వెల్లడించారు. ఈ ముఠా నుంచి రూ. 1.97 లక్షల నగదు, 98 నకిలీ డబుల్ బెడ్రూం అలాట్‌మెంట్ పత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.

# బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డికి కేటీఆర్ పరామర్శ



హైదరాబాద్, ఆగష్టు 24: బీఆర్ఎస్ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు పరామర్శించారు. గత కొద్దిరోజులగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతోను కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పారని కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ సీనియర్ నేత అయిన జిట్టా బాలకృష్ణారెడ్డి బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరి ఆయన నెల రోజులుగా చికిత్స తీసుకుంటున్నారు. వైద్యులు ప్రస్తుతం ఐసీయూలో ఉంచి ఫ్లూయిడ్స్ అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు.

# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఉప్పుగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్లో కృష్ణాష్టమి పురస్కరించుకొని శనివారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు పలువురు విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలతో చేసిన పలు నృత్యాలు పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ప్రతి ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా అందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని కన్నుల విందుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల యొక్క గోపిక, కృష్ణుల వేషధారణలు అలాగే వారు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ సందేశ్ కుమారి మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థిని విద్యార్థుల వేషధారణలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం , ముద్రకోలా రాజు, అకాడమిక్ కో- ఆర్డినేటర్ పల్లె ప్రవీణ్ , అకాడమిక్ డీన్ పర్లపెల్లి శేఖర్ , సి - బ్యాచ్ ఇంచార్జి తాళ్లపెల్లి అంజయ్య , ప్రైమరీ ఇంచార్జ్ రజిత, ప్రవళిక ,పిపిటి ఇంచార్జ్ హరీష ఏఓ ఆకునూరి సుధీర్, పీ ఈ టి లింగాల సుధాకర్ , మారుతి పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



కరీంనగర్, ఆగష్టు 24 : (నేటినిజం ప్రతినిధి) కృష్ణజన్మాష్టమి హిందు ఇతిహాసాలలో శ్రీమహావిష్ణు ఎనిమదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాస్ట్రష్ట వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ముందస్తుగా ఆనందోత్సవాల మధ్య ప్రాంగణంలో నిర్వహించినటువంటి ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వపిాంచి దేదిప్యమానంగా వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన భక్తులు మధ్యాహ్నం ఉపవాసం పాటించి, సాయంకాలాన శ్రీకృష్ణున్ని చాలా గొప్పగా ఆరాధిస్తారని చాటి చెప్పారు. శ్రావణమాసంలో లభించే వివిధ రకాల పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు తదీతర ప్రసాదాలు స్వామి వారికి నైవేద్యం గా సమర్పించడంతో సుఖవంతమైన జీవితంతో పాటు శాంతి నెలకొంటుందని చెప్పారు.

శ్రీకృష్ణుడి జన్మస్థలమైన మధురలో స్వామి వారికి ప్రీతి పాత్రమైన బృందావనంలో ఆకాశమే హద్దుగా విద్యుత్ దీపకాంతుల మధ్య, సుగంధ భరితమైన పుష్పాలతో, వల పంచామృతాలతో, సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వేడుకగా నిర్వహించి వివిధ రకాల ప్రసాదాలను భక్తులకు పంపిని చేసి వారికి ఆశీస్సులు అందజేస్తారని చెప్పారు.

పాఠశాలలో సైతం విద్యార్థులో భక్తిబావాన్ని పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలను చేపటుతునట్లు తెలిపారు. అందులో భాగంగానే నేడు శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. సుమారు 200 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధాంణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి జైశ్రీకృష్ణ జైశ్రీకృష్ణ, హరేకృష్ణ హరేకృష్ణ, మధురాదిపతే కృష్ణ తదితర నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి, ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి శ్రీకృష్ణుని జన్మ వృతాంతం విరణ నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తుల మనోభావాలను కాపాడాలి

-విశ్వహిందూ పరిషత్



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి నివేదించే ప్రసాదం తయారీలో జరిగిన అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పట్ల విశ్వహిందూ పరిషత్ నాయకులు మండిపడ్డారు.

సదరు అధికారులపై, నైవేద్య నివేదన అందజేసే అర్చకుల అలసత్వంపై కఠిన చర్యలు తీసుకొని భక్తుల మనోభావాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పవిత్రతను ప్రతిష్టకు భంగం కలగకుండా, భక్తుల మనోభావాలను కాపాడే విధంగా అధికారులు నడుచుకోవాలని కోరారు. ఆలయ అదనపు కార్యనిర్వహణ అధికారులలు బ్రహ్మంగారి శ్రీనివాస్, జి శ్రావణ్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, సొంటి నవీన్, తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ ధర్నాలు

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, ఆగష్టు 24 : (నేటినిజం ప్రతినిధి): రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అసూయతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడి చేసి అనుమతులు లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ది పొందాల ని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది వెూసపూరిత బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదం గా ఉన్నాయన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయా నికి వెళ్లి దరఖాస్తు అందిచాలని, అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు

- హౌసింగ్ కమిటీ నిర్లక్ష్య ధోరణి మారాలి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సూచన
- డైరెక్టర్ల ఇంటిని ముట్టడించి నిరసన తెలిపిన జర్నలిస్టులు
- ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్
- వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం




ఖమ్మం, ఆగష్టు 24 : (నేటినిజం ప్రతినిధి): 400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు, గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలపై నీళ్ల చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ...ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపంతో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

- డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన

ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పానకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర వీక్షణ రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై ఆందోళన వద్దు..

- వైరా ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు

ఖమ్మం, ఆగష్టు 24 : (నేటినిజం ప్రతినిధి): వైరా నియోజకవర్గంలో అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని ఎవరు ఆందోళన చెందొద్దని వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరమైన కారణాల వల్ల రైతులను గుర్తించడం ఇబ్బందులు ఏర్పడ్డాయే తప్ప రైతులను మోసం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. సమస్య పరిష్కారం కోసం ప్రతి మండలానికి ఒకనోడల్ అధికారిని ప్రభుత్వం నియమించిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. ఎవరు అపోహలు చెందొద్దని త్వరలోనే రైతులందరికీ రుణమాఫీ చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకుల నోటికి కాంగ్రెస్ ప్రభుత్వం తాళం వేస్తుందని ప్రజలకు తెలియజేశారు.

# పరవాడ ఘటనలో చికిత్సపొందుతూ కార్మికుడు మృతి

అమరావతి, ఆగష్టు 24 :ఏపీలోని అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రెడియంట్స్ సంస్థలో గాయపడ్డ నలుగురిలో ఒకరు శనివారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. 90శాతం గాయాలతో ఇండస్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రఖార్ఖండ్‌కు చెందిన రోయా అంగిరియా(21) అనే కార్మికుడు చనిపోయాడు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంస్థలోని బీ-బ్లాక్ మొదటి అంతస్తు రియాక్టర్‌లో కెమికల్ చార్జింగ్ చేస్తుండగా మ్యాన్‌హోల్ నుంచి రసాయనం ఉప్పొంగి కార్మికులపై పడింది. దీంతో జార్ఖండ్‌కు చెందిన లాల్‌సింగ్, కోహర్, రోయా, విజయనగరానికి చెందిన కెమిస్ట్ సూర్యనారాయణకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విశాఖలోని ఇండస్ దవాఖానకు తరలించారు. ఇటీవల ఇదే జిల్లా అచ్యుతాపురం సెజ్ ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలి 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టడంలో యువతదే కీలక పాత్ర

డి-అడిక్షన్ క్యాంపెయిన్‌లో భాగంగా.. నిర్వహించిన ఫ్రీడం వాక్ లో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. యువతకు దిశా నిర్దేశం.




సంగారెడ్డి, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి):మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నిర్వహించిన ఫ్రీడం వాక్ లో జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరై కలెక్టరేట్ నుండి కోర్టు కార్యాలయం వరకు యువతతో కలిసి 3 కిలో మీటర్స్ ఫ్రీడం వాక్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టే ప్రక్రియలో భాగంగా జిల్లా పరిపాలన విభాగం, జిల్లా పోలీసు శాఖ మరియు సహార హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం వాక్ లో సంగారెడ్డి పట్టణ ప్రజలు, ఔత్సాహికులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ఫ్రీడం వాక్ ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం యువతను ఉద్యేశించి మాట్లాడుతూ యువత ఎక్కువగా చెడు మార్గంలో నడవడానికి ప్రధాన కారణం సినిమాలేనని, సినిమా చూపించే చెడుకు ప్రభావితం కాకుండా దానిలోని నీతిని గుర్తించాలన్నారు. ఒక వ్యక్తి జీవితంలో మొదటి 25 సంవత్సరాలు చాలా కీలకం అని కష్టపడి చదివి గోల్స్ ను నెరవేర్చుకున్నట్లైతే జీవితం చాలా అందంగా ఉంటుందన్నారు, గుట్కా సిగరెట్, వంటి వాటికి బానిసలైతే సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చేదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు.

విద్యార్థిని , విద్యార్థులుగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలి అంతేగాని అనవసర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు దేశానికి భారంగా మిగలకూడదన్నారు. భారత దేశ పౌరులుగా పుట్టడం మన అదృష్టమని, భారత పౌరులుగా దేశానికి ఏదోరకంగా ఉపయోగపడాలి అన్నారు. నూతన చట్టాల గురించి అవగాహన కలిగి మంచి మార్గంలో నడవాలని యువతకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో సహార హాస్పిటల్స్ డైరెక్టర్ శంకర్, సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్, యువజన సంఘాల నాయకులు కూన వేణు, సంగారెడ్డి నార్కోటెక్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఇంటలిజెన్స్ డి.ఎస్.పి మురళి, సంగారెడ్డి టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్స్, ఎస్సై సిబ్బంది మరియు సహార హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జానకమ్మ దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నేతలు



ఖమ్మం, ఆగష్టు 24 : (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన గడల జానకమ్మ దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు, పెద్ద మునగాల గ్రామ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను, గడల నరేందర్ నాయుడు, కోమట్లగూడెం సొసైటీ మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, ఉటుకూరి రంజిత్, కావూరి శ్రీను, పాపగంటి చిన్నబాబు, పదిమల నరేష్, తదితరులున్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు




రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 24 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు రాధా-కృష్ణుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రాంగణం మధ్యలో ఉట్టి కొట్టి, పాటలకు నృత్యం చేస్తూ పండుగ స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ మన సంప్రదాయ పండుగలు మనకు ఎన్నో గొప్ప విషయాలను తెలుపుతాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ముందస్తు కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.


## శ్రీ దుగ్గిరాల మూర్తి స్మారక పురస్కార ప్రదానోత్సవం - 2024

సమాహ్వానం

వేదిక: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్

తేదీ: 25.08.2024, ఆదివారం సా. 5:00 గం.ల నుండి రాత్రి 8:30 వరకు

కార్యక్రమ ప్రణాళిక

సాయంత్రం 5:30 నుండి పురస్కార సభ

శ్రీ దుగ్గిరాల మూర్తి స్మారక పురస్కార గ్రహీత
మహామహోపాధ్యాయ ఆచార్య శలాక రఘునాథ శర్మ గారు

ప్రధాన వక్త
మధుర భారతి, ప్రవచన వాచస్పతి
ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి గారు
అంశం : శ్రీమద్రామాయణ కల్పవృక్ష వైభవం

సభాధ్యక్షులు : ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు
విశ్రాంత తెలుగు శాఖాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, అధ్యక్షులు డి.ఏ.ఎల్.ఎన్. మూర్తి స్మారక సమితి

ముఖ్య అతిథి, పురస్కార ప్రదాత
ఆచార్య సాగి కమలాకర శర్మ గారు
తెలుగు శాఖాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

ఆత్మీయ అతిథి
శ్రీమతి దుగ్గిరాల భువనేశ్వరి గారు

సన్మాన పత్ర రచన పఠనం
'పద్యకళా ప్రవీణ' డా. ఆచార్య ఫణీంద్ర గారు, అధ్యక్షులు, యువభారతి

కార్యక్రమ సంయోజకులు
శ్రీ సాధన నరసింహాచార్య

ప్రధాన కార్యదర్శి: శ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ
ఉపాధ్యక్షులు: డా. జి.ఎం. రామ శర్మ
ఉపాధ్యక్షులు: డా. ఆచార్య ఫణీంద్ర
ఉపాధ్యక్షులు: శ్రీ మావుదూరు సూర్యనారాయణ మూర్తి
కార్యదర్శి: శ్రీమతి దుగ్గిరాల జయలక్ష్మి
కోశాధికారి: శ్రీ దుగ్గిరాల వాసుదేవరావు


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.